RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 166 శనివారం, అక్టోబర్ 18 2025, పేజీలు - 8 వెల : 3/-







# బంద్‌కు ప్రధాన కారణం బీజేపీనే



**ఖమ్మం, అక్టోబర్ 17:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ. తొలి సారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్ర పతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు భట్టి. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టకపోవడం వల్లే. ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లు లకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా రేపు బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. సింగరేణి కార్మికుల బోనస్‌పైకాగా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు. సింగరేణి కార్మికులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టులో విచారణ



**హైదరాబాద్ అక్టోబర్ 17:** తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 9 జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్? విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్?ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే.

## 18న కాకతీయ యూనివర్సిటీ పరిధిలో పరీక్షలు వాయిదా




**హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 17:** బీసీ బంద్ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో జరగాల్సిన ఎల్ఎల్‌బీ, బీటెక్, ఎమ్మెస్సీ 5 ఇయర్ ఇంటిగ్రేటెడ్ (బయోటెక్నాలజీ అండ్ కెమిస్ట్రీ), ఎంటెక్, సి.ఎల్ .ఐ .ఎస్ .సి (దూరవిద్య) పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ప్రకటనలో తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని, మిగతా అన్ని పరీక్షలు యథావిధిగా షెడ్యూల్ జరుగుతాయని స్పష్టం చేశారు.

# బీసీ బంద్‌కి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు




**హైదరాబాద్, అక్టోబరు17 :** బంద్ ఫర్ జస్టిస్ పేరుతో (అక్టోబర్ 18)వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదిం చాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటు న్నారని చెప్పుకొచ్చారు. (శుక్రవారం) ఏబీఎ న్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు మహేష్ కుమార్ గౌడ్.తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొం టున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యక ర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీ బంద్‌ని జయప్రదం చేయాలి: ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువ నగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి.

# ఆక్రమణల పర్వానికి హైడ్రా ఫుల్‌స్టాప్



**హైదరాబాద్ అక్టోబర్ 17:** హైదరాబాద్ మహానగరం నడిబొడ్డున ఆక్రమణల పర్వానికి హైడ్రా ఫుల్‌స్టాప్ పెట్టింది. సిటీలోని గోషామహల్ నియోజకవర్గం కుల్సుంపురాలో కబ్జాలను తొలగిం చింది. రూ.110 కోట్ల విలువైన 1.30 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుంది. ప్రజావ సరాలకు ఈ భూమిని వినియోగించాలని భావించిన ప్రభుత్వం.. డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రతిపా దనలు చేస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఆసిఫ్‌నగర్ మండలం గోషామహల్ నియోజకవర్గం పరిధి లోని కుల్సుంపూర్ విలేజ్‌లోని సర్వే నంబరు 50లో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. అశోక్ సింగ్ అనే వ్యక్తి ఆక్రమణలో ఉన్న మొత్తం 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. ప్రభుత్వ భూమిని ఆక్రమించి. అందులో షెడ్డులు వేసి విగ్రహ తయారీదారులకు అశోక్ సింగ్ అద్దెకు ఇస్తున్నట్లు తెలిపింది. దీంతో కుల్సుంపురలో ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ హైదరాబాద్ కలెక్టర్ హైడ్రాను కోరారు. ప్రజావసరాల కోసం వినియోగించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. గజం స్థలం కూడా దొరకని కుల్సుంపురలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. హైడ్రాకు ప్రజావాణిలో కూడా స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు. రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకొని కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆక్రమణలను తొలగించింది. ఈ స్థలం తన భూమిగా పేర్కొంటూ సిటీ సివిల్ కోర్టును అశోక్ సింగ్ అనే వ్యక్తి ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం, ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు చెప్పారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు రెండు సార్లు ఆక్రమణలను తొలగించారు.

# సామాన్యుడికి లాభం చేకూర్చని పరిశోధన నిష్ఫలం




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని సుల్తాన్ పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ సంస్థ ఏర్పాటు చేసిన నూతన కెమిస్ట్రీ ల్యాబ్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటండీ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ మెడికల్ డివైసెస్ పార్క్ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించారు. "మన దేశంలో 70 నుంచి 80 శాతం మనం వాడే మెడికల్ పరికరాలన్నీ కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. అట్లా ఎందుకు ఉండాలి? మన దేశంలో ఎందుకు ఈ ఉత్పత్తులు కాకూడదు?" అనే ఆలోచనతో కేసీఆర్ ప్రభుత్వంలో ఈ మెడికల్ డివైసెస్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగింది. మన దేశంలో ఉత్పత్తి అయితే ధర కూడా తగ్గి, సామాన్యుడికి ఇవన్నీ అందుబాటులోకి వస్తాయన్న ఉద్దేశంతోనే దీనిని ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు. పార్క్ ఏర్పాటుకు ముందు సుల్తాన్‌పూర్ ఏరియాలో స్టోన్ క్రషర్లు, మెటల్ క్రషర్లు, కొంత ఖాళీ జాగా తప్ప ఏమీ లేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఇక్కడికి వస్తే వేల మంది పని చేస్తుండటం, అనేక పరిశ్రమలు రావడం చూసి చాలా సంతోషం అనిపించిందని అన్నారు. ఇక్కడ జరిగిన పరిశోధనలు, ప్రవేశపెట్టిన ఉత్పత్తులు చూస్తే తనకు విశ్వాసం కలిగిందని తెలిపారు. కోవిడ్ సమయంలో హ్యూవెల్ కృషికి కేటీఆర్ ప్రశంసకోవిడ్ సమయంలో ఆర్టీపీసీఆర్ టెస్ట్‌లకు, కోవిడ్ కిట్స్‌కు విపరీతమైన గిరాకీ, డిమాండ్ ఉండేదని, ఆ రోజుల్లో టెస్ట్ కిట్ కావాలంటే చాలా పెద్ద ఎత్తున ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ, హ్యూవెల్ సంస్థకు చెందిన శిశిర్ గారు, రచన గారు, వారి బృందం మొత్తం కలిసి అప్పట్లో రూ. 6,000 ఖర్చయ్యే ఒక టెస్ట్ ధరను కేవలం రూ.12కు తగ్గించామని చెప్పడం అద్భుతమని కొనియాడారు. పోర్టబుల్ ఆర్టీపీసీఆర్ కిట్ వంటి ఉత్పత్తుల ద్వారా ధరలు తగ్గించి సామాన్యుడికి మేలు చేసే పరిశోధనలు, కార్యక్రమాలు చేస్తున్నందుకు కేటీఆర్ హ్యూవెల్ బృందాన్ని అభినందించారు. సామాన్య ప్రజల కోసం టెక్నాలజీ ఉండాలి'సామాన్యుడికి ఫలాలు అందించని పరిశోధన నిష్ఫలం, దాని వల్ల వ్యర్థం," అని కేసీఆర్ తమకు ఎప్పుడూ చెప్తుంటారని కేటీఆర్ తెలిపారు. సాంకేతికత (టెక్నాలజీ) ఉన్నా దాని వల్ల సామాన్యుడికి లాభం జరగకపోతే అది వేస్ట్ అని కేసీఆర్ సందేశాన్ని ఆయన పునరుద్ఘాటించారు. హ్యూవెల్ సంస్థకు ఇది పదవ వార్షికోత్సవం సందర్భంగా కేటీఆర్ బృందాన్ని అభినందించారు. "మీరు మేము కలిసి హైదరాబాద్‌ని, తెలంగాణాని, భారతదేశాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మనసారా కోరుకుంటున్నాను," అని కేటీఆర్ ఆకాంక్షించారు. "మరో రెండేళ్లలో మేము అధికారంలోకి వస్తాం. వచ్చిన తర్వాత ఇంకా బాగా చేస్తాం," అని ఆయన అన్నారు.

# ప్రధాని మోదీ పర్యటన సక్సెస్



**అమరావతి, అక్టోబరు 17 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటన విజయవంతమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడువ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రులు, వివిధ శాఖల అధికారులను సీఎం చంద్రబాబు అభినందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ప్రధాని నాలుగోసారి పర్యటించారని తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని వివిధ కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. ప్రధాని మోదీ పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లాలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ఉద్ఘాటించారు. ఈ సభ మంచి మెసేజ్ ఇచ్చిందని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ పర్యటనలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేశారని ప్రశంసించారు. ప్రధాని మోదీ సైతం పర్యటనను ఎంతో ఆస్వాదించారని పేర్కొన్నారు. శ్రీశైలం మల్లన్న ఆలయ దర్శనంపై ప్రధాని ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ప్రధాని మోదీ సైతం సూపర్ జీఎస్టీ కార్యక్రమాలను అభినందించారని తెలిపారు. జీఎస్టీపై నెల రోజులపాటు చేసిన కార్యక్రమాలపై సమగ్రంగా ఒక పుస్తకాన్ని ప్రచురించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఆఫీసులు, సంస్థలకు సెలవులు



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్, ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఆ నియోజకవర్గంలో ఈ నెల 10, 11, 14వ తేదీల్లో ప్రభుత్వం సెలవు ప్రకటించింది. నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పోలింగ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలున్న కార్యాలయాలు, సంస్థలకు పెయిడ్ హాలిడే ప్రకటించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికకు నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 21వ తేదీని తుది గడువుగా విధించారు. ఈ నెల 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 24వ తేదీ వరకు అవకాశం కల్పించారు. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న యూసుఫ్‌గూడలోని కేవీఆర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే గోపీనాథ్ మృతిచెందిన నేపథ్యంలో ఈ ఉపఎన్నిక జరుగుతుంది.

# కాంట్రాక్టుల్లో వాటాల కోసమే కాంగ్రెస్ నేతల మధ్య తగాదాలు



**హైదరాబాద్ :** కాంట్రాక్టుల్లో వాటాల కోసమే కాంగ్రెస్ నేతల మధ్య తగాదాలు ఏర్పడుతున్నా యని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. కమీషన్ల కోసం ఒకరు, కాంట్రాక్టుల కోసం ఒకరు, వాటాల కోసం ఒకరు, అక్రమ వసూళ్ల కోసం, కబ్జాల కోసం ఒకరు అని వర్గాలుగా విడిపోయారు. ఇవాళ కేబినెట్ మీటింగ్ దండుపాళ్యం ముఠా లాగా అయిపోయింది అని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి ఈ ఏడాది అతి తక్కువ పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చాయి. వ్యాపార వేత్తలకు తుపాకులు ఎక్కుపెట్టి బెదిరించి వసూలు చేస్తున్న సంస్కృతి కాంగ్రెస్ పార్టీది. ఇది మేం చేస్తున్న ఆరోపణలు కాదు.. స్వయం గా ఒక మంత్రి కుమార్తె చెప్పిన వాస్తవం. హోం శాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉంటే నిస్పాక్షిక దర్యాప్తు ఎలా జరుగుతుంది..? మం త్రుల మధ్య తగాదాలు పెరిగిపోయి. రాష్ట్రం పరువు బజారున పడేస్తున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ తన పాలన లో కేంద్రంతో కొట్లాడి నీళ్ల వాటా, నిధుల వాటా సాధించారు. కేసీఆర్ హయాంలో పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ ఉండేది. టెక్ మహేంద్ర సీఈఓ వచ్చినప్పుడు వర్షం పడుతుంటే తానే గొడుగు పట్టి వ్యాపారవేత్తలను ఆహ్వానించిన సంస్కృతి మాది.. తుపాకులు పెట్టి వసూళ్ళు చేస్తున్న సంస్కృతి మీది. రేవంత్ రెడ్డి తెలంగాణలోకి గన్ కల్చర్ తీసుకువచ్చాడు. అందుకే ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు తగ్గిపోయాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రులు వాటాల కోసం కొట్టుకుంటుంటే సీఎం చోద్యం చేస్తున్నారు. ముఠా పంచాయితీలు తెంపుకోవడానికి నిన్న కేబినెట్ మీటింగ్ పెట్టుకున్నారు. ఎవరికి అందినకాడికి వారు దోచుకుంటున్నారు హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## శబరిమలై సన్నిధానానికి పాదయాత్రగా బయలుదేరిన శంకర్ పల్లి అయ్యప్ప స్వామి మాలధారులు



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి పట్టణం నుండి శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానం వరకు పాదయాత్రగా పట్టణానికి చెందిన అయ్యప్ప మాలధార భక్తులు శుక్రవారం బయలుదేరారు. అంతకు ముందు శంకర్ పల్లి విఠలేశ్వర ఆంజనేయ దేవాలయం నుండి శోభాయాత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వరకు నిర్వహించారు. గురు స్వాములు దండు మోహన్ తదితరులు వీరికి అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వీడ్కోలు పలికారు. ఈ పాదయాత్రలో విక్రాంత్ సోను స్వామి, బాబి స్వామి, బొబ్బి స్వామి, భాస్కర్ రెడ్డి, శ్రీకర్ స్వామి తదితర అయ్యప్ప మాలధార స్వాములు శబరిమల సన్నిధానంకు తరిమి తరలి వెళ్లారు.

## శంకర్ పల్లి రేవతి హైస్కూల్లో దీపావళి సంబరాలు




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్లో శుక్రవారం దీపావళి పండుగ సంబరాలు, ఎల్లో కలర్ డే సంబరాలు హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బాణాసంచా కాల్చి సంబరపడ్డారు. దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి కరస్పాండెంట్ శ్రీనివాసరావు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ నామినేషన్ పత్రాలు




**వాస్తవ తెలంగాణ ప్రతినిధి మల్లికార్జున్** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ రిటర్నింగ్ కార్యాలయంలో ఘనంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బినవీన్ యాదవ్ తో పాటు మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షులు మరియు ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్. రహిమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్ రెడ్డి మరియువాసు ఉన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

**- కొడుకు ఆచూకీ కోసం రోడ్డుపై తిరుగుతున్న ఓ తల్లి**



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** జగద్గిరిగుట్ట: మతిస్థిమితం సరిగ్గా లేని ఓ యువకుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు. పదిహేను రోజులుగా కుమారుడు కనిపించకపోవడం తో వృద్ధురాలైన అతని తల్లి కుమారుడి ఫోటో పట్టుకుని రోడ్లపై తిరిగుతూ కనిపించిన వారిని తన కొడుకు ఎక్కడైనా కనిపించాడా అంటూ కన్నీటి పర్యంతమవు తుంది. వివరాల్లోకి వెళితే.. జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మనగర్ బి బ్లాక్ ప్రాంతానికి చెందిన పద్మ కుమారుడు పల్లెపు నగేష్(25) ఇంటి వద్దనే ఉంటున్నాడు. నగేష్‌కు గత కొంత కాలంగా మానసిక స్థితి సరిగ్గా లేదు. కాగా పద్మ తన కుమారుడితో కలిసి ఈ నెల 1వ తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాయల సీమలోని మల్లెల గ్రామంలోని కూతురు ఇంటికి వెళ్లింది. అదే నెల 3వ తేదిన నగేష్ తిరిగి ఇంటికి రాగా 4వ తేదిన పద్మ ఇంటికి వచ్చింది. ఇంట్లో నగేష్ కనిపించకపోవడంతో చుట్టు ప్రక్కల విచారణ చేయగా అదే రోజు ఉదయం తన ద్విచక్ర వాహనాన్ని తీసుకుని బయటకు వెళ్లాడని తెలిపారు. దీంతో పద్మ జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా తన కొడుకు ఆచూకీ కనిపెట్టి తనకు అప్పగించాలని పద్మ కోరుతుంది.

## చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**- చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కే రక్షణ లేకపోతే సాధారణ దళితుల పరిస్థితి ఏమిటి**

**- దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలి**

**- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఇంచార్జి ముసాయిపేట యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారంశంకర్ పల్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి ముందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా నల్ల రిబ్బన్లు ధరించి ఎమ్మార్పీఎస్ నిరసన ప్రదర్శన ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు. ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిజే పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈదాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ, వివిధ గ్రామాల అధ్యక్షులు లింగం సాయి మాదిగ, సంపత్ మాదిగ, గోపాల్ మాదిగ, మహేష్ మాదిగ, అనిల్ మాదిగ, హరిష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మిలిటరీ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రఘునాథం

**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 17**
మిలిటరీ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా వడిగెపల్లి రఘునాథం ముదిరాజ్ ఎన్నికయ్యారు. శుక్రవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రఘునాథం (ఇస్మాయిలాఖాన్ పేట), ఉపాధ్యకుడిగా బుస్సా రాములు (పటాన్ చెరు), ప్రధాన కార్యదర్శిగా గౌడుగు బాలరాజు ముదిరాజ్ (ఫసల్ వాది), సంయుక్త కార్యదర్శిగా బస్వాపురం బాశయ్య (శేరిరాంరెడ్డిగూడెం), కోశాధికారిగా బోయిని మాణయ్య (సంగారెడ్డి), కార్యవర్గ సభ్యులుగా నక్కల వెంకన్న (కొత్లాపూర్), ఎండీ బాబమియా (సింగాపూర్)లను ఎన్నుకున్నారు. మిలిటరీ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలసికట్టుగా ఉద్యమించాలని సమావేశంలో తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వం అందజేయాల్సిన బెనిఫిట్స్ పై త్వరలో మరో మారు సమావేశమై కార్యాచరణ రూపొందించనున్నట్లు కార్యదర్శి గౌడుగు బాలరాజు ముదిరాజ్ తెలిపారు.





## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

**- తాడ్దాన్ పల్లి, సుల్తాన్పూర్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శన**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.**

**- తాడ్దాన్ పల్లి,లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పరిశీలన.**

**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 17**
ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేద్రంను సుల్తాన్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి చదువు, ప్రతిభా స్థాయిని తెలుసుకున్నారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. రోజూ విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పోషకాహార సమస్యల పరిష్కారం కోసం నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సుల్తాన్పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు . పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు.



**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు ఇసుక కొరత రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం స్థాయిని బట్టి వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లు ఏఏదశలో ఉన్నాయనిఅధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్లాబ్ దశ వరకు పూర్తి అయినా ఇంటిని పరిశీలించారు . ఈ సందర్భంగా అధికారులకు, లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు కార్యక్రమంలో అందోల్ ఆర్డీఓ పాండు , చౌటకూర్ తాసిల్దార్ అధికారులు ,ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు .

## విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన ముఖ్యం :జిల్లా విద్యాశాఖధికారి రాధా కిషన్

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు మౌలిక వసతుల కల్పించడం ఎంతో ముఖ్యం అని జిల్లా విద్యాధికారి రాదా కిషన్ అన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మండలం లోని కుచారం గ్రామం పరిధిలోని డిలాయి లోని ప్రాథమిక పాఠశాలలో ని విద్యార్థులకు ప్రమిద ట్రస్ట్,ఎస్జిటియూ ఆధ్వర్యం లో విద్యార్థులకు స్కూలు బ్యాగ్స్ , నోటుబుక్స్ మరియు స్టేషనరీ వస్తువుల ను పంపిణి చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దిలాయి పాఠశాల దాదాపు 10 సంవత్సరాల తర్వాత ఈ సంవత్సరం పునఃప్రారంభం చేయడం జరిగిందని ఇందులో దాదాపు 40 మంది విద్యార్థులు ఉన్నారని పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను డెప్యూటేషన్ పైన కేటాయించడం జరిగిందని తెలిపారు.అదేవిదంగా కుచారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని విద్యార్థులకు గ్రామానికి చెందిన ప్రొఫెసర్ ఉదయ్ రంజన్ గౌడ్, హైదరాబాద్ సిక్లిస్ట్ ఆధ్వర్యంలో షూస్, లను అందచేశారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛంద సంస్థప్రతినిధులు, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.





# బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

**- మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈనెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని,రాజకీయ రంగాల్లో అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా పెట్టుకుందని చెప్పారు.రేపు అనగా18-10-2025 శనివారం పిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జరిగే బందులో కాంగ్రెస్ పార్టీనాయకులు,బీసీ సంఘాల నాయకులు,ఎక్కడికక్కడ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ 42 %శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదానికి పంపితే అక్కడ నుండి



తగిన స్పందన రాలేదని తెలిపారు.ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించినప్పటికీ కేంద్రం నుండి ఫలితం శూన్యమని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల ఇష్టం లేదన్నారు.రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది మంది ఎంపీలు,ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆమోదానికి గవర్నర్ ను ఒప్పించలేకపోతున్నారని తెలిపారు.బిజెపి తీరు ఇలా ఉండగా గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 23% శాతానికి బీఆర్ఎస్ పార్టీ తగ్గించిందని,ప్రస్తుతం ఈ రెండు పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపట ప్రేమను ప్రజలు గమనించాలని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ విజ్ఞప్తి చేశారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం








**ఎర్రగడ్డ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : మల్లికార్జున్**

జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆపార్టీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, మల్కాజిగిరి కంటెస్టెడ్ ఎంపీ రాగడి లక్ష్మారెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని జైరాగుశంబాగ్, నందానగర్ వెంకటేశ్వర కాలనీ, కళ్యాణ్ నగర్, ఎర్రగడ్డ గూగుల్ థియేటర్ బ్యాక్ సైడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ గారితో కలిసి గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత భారీ మోజార్టీతో గెలుపొందడం ఖాయన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఉప




ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అవినీతిమయంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారెంటీల పేరుతో ఎన్నికల ముందు ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని ఉప ఎన్నిక ప్రచారంలో ప్రజలకు తెలిపి బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టుగూడ కార్పొరేటర్ సునీత, కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి పార్టీ సీనియర్ నాయకురాలు ఆయుషా షకిల్, ఎర్రగడ్డ కంటెస్టెడ్ కార్పొరేటర్ పల్లవి యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళాశాల ముందు విద్యార్థులు ఆందోళన

**- విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు**








**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**

దసరా సెలవులు అంటూ మూసివేసిన కళాశాల తదనంతరం కూడా తెచ్చుకోలేదు. సెలవులు ముగిసిన అనంతరం కళాశాలకు వస్తున్న విద్యార్థులకు తాళం వేసిన గేట్లు దర్శనమిస్తున్నాయి. విషయం ఏమిటంటే ఆరాధిస్తే అద్దె కట్టడం లేదని సదరు భావన యజమాని కాలేజీలు మూసివేసినట్లు తెలుస్తోంది. కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ లో కే వెంకన్న జూనియర్ కాలేజ్ పేరిట ఓ భవనంలో కళాశాలను నిర్వహిస్తున్నారు. దీనిలో దాదాపుగా 180 మంది విద్యార్థులు చదువుతున్నారు. గత నెల ఆఖరి వారంలో దసరా సెలవులు అంటూ మూసివేసిన కాలేజీ సెలవులు ముగిసిన తర్వాత కూడా తెరుచుకోలేదు. రోజు కళాశాల మూసి ఉండటంతో శుక్రవారం విద్యార్థులు కాలేజీ ముందు ఆందోళన చేశారు. సిబ్బందికి ఫోన్ చేసి అడిగితే కళాశాలలో షార్ట్ సర్క్యూట్ అవ్వడం వలన మూసివేసామని చెప్పుకొచ్చారని విద్యార్థులు తెలుపుతున్నారు. అదేవిధంగా ఓ కార్పొరేటర్ కుటుంబానికి భవనంలో ఈ కళాశాలను నిర్వహిస్తున్నారని, యాజమాన్యం గత కొన్ని నెలలుగా అద్దె చెల్లించకపోవడంతోనే భవన యజమాని కళాశాల గేట్లకు తాళం వేసినట్లు చెప్పుకొస్తున్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ఇంతవరకు మాకు మూడు చాప్టర్లు మాత్రమే అయ్యాయని, రెండు నెలలకి ఒకసారి ఉపాధ్యాయులు మారుతున్నారు, విద్య బోధన కూడా సరిగ్గా లేదని ఫీజులు మాత్రం విద్యార్థుల దగ్గర నుండి వసూలు చేస్తున్నారే తప్ప సరైన విద్య లేదని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇంతవరకు 30% సిలబస్ అవ్వలేదని అదేవిధంగా ఐఐటి విద్యార్థులు కూడా ఈ కాలేజీలో చదువుతున్నారు, ఇంతవరకు ఐఐటి పుస్తకాలు ఓపెన్ చేయలేదని అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం చేయవద్దని ఈ సందర్భంగా అన్నారు.

# శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ లో శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు మాలవిరమణ వరకు నిత్యఅన్నదానం కార్యక్రమం ఏనుగుల మాధవ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని ప్రారంభించారు అనంతరంఅయ్యప్ప స్వాములకు, భక్తులకు వడ్డించారు..అనంతరం అరుణ్ గురుస్వామి అయ్యప్ప స్వాములకు, భక్తులకు స్వామి వారి ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బుచ్చి రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు

# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**- చౌటకూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రమేష్**



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 17** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు భూషణ్ రామకృష్ణ గవాయి చీఫ్ జస్టిస్ గారిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎర్రోళ్ల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ చౌటకూరు మండల అధ్యక్షుడు మాట్లాడుతూ సుప్రీంకోర్టు జస్టిస్ కె రక్షణ లేకపోతే సాధారణ దళితుల పరిస్థితి ఏమిటి దాడి ఘటనను సుమోటోగా సేకరించి నిందితులపై క్రిమినల్ కేసులు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం చౌటక రీర్ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ గవాయి గారిపై దాడికి ప్రయత్నించిన రాకేష్ కిషోర్ ని వెంటనే అరెస్టు చేసి బార్ అసోసియేషన్ నుంచి తొలగించి సుప్రీంకోర్టులో ప్రవేశాన్ని నిషేధించి దాడి చేయించి వెంటనే అరెస్టు చేసి బార్ అసోసియేషన్ నుంచి తొలగించి ఇలాంటి ఎంతటి వారైనా సరే కేంద్ర ప్రభుత్వం వెంటనే ఒక కమిటీని వేసి సమగ్ర విచారణతో దాడి చేసిన వ్యక్తిని వెనకాల ఉండి చేయించిన దుండగులను కూడా వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరారు ఒక దళిత బిడ్డ అణగారిన సమాజం నుండి అత్యంత ఉన్నతమైన న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టులో జడ్జిగా ఉన్నందుకు దుండగులు దాడికి ప్రయత్నం చేశారని తెలిపారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా వెంటనే చర్య తీసుకోవాల్సిందిగా డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అశోక్ మాదిగ ఎమ్మార్పీఎస్ చౌటకూర్ గ్రామ అధ్యక్షుడు, చక్రపాణి మాదిగ, రాజలింగం మాదిగ, రామకృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాంపల్లి లో హనుమాన్ విగ్రహం ధ్వంసం

**- దోషులను కఠినంగా శిక్షించాలి..ఎంపీ ఈటెల రాజేందర్**









**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాంపల్లి రామాలయం ముందు ఉన్న శ్రీ హనుమాన్ విగ్రహంను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం జరిగింది.హిందువు మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన ఘోర ఘటన ఇది అని నాగారం మున్సిపాలిటీ రాంపల్లి ప్రజలు అన్నారు.ఈ దారుణ చర్యకు నిరసనగా, రాంపల్లి శ్రీ రామాలయం వద్ద శుక్రవారం ఉదయం 9:00 గంటలకు బారీ సంఖ్యలో నిరసన తెలిపి, రాంపల్లి చౌరస్తా లో నిరసన తెలిపారు.ఈ ఘోర చర్య హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది.ఇది కేవలం ఒక విగ్రహం మీద దాడి కాదు ౦ మన గ్రామం పై మన హిందువులు పై దాడి అని అందువల్ల ప్రతి రాంపల్లి పౌరుడు, ప్రతి హిందూ సహోదరుడు ధర్మరక్షణ కర్తవ్యంగా పెద్దా ఎత్తున నిరసనలతో రాంపల్లి నాగారం హోరెత్తింది. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఈ ఘటనకు కారణమైన వాళ్లను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలి అని, దేవుళ్ళ విగ్రహాలను ధ్వంసం చేయడం క్షమించరాని నేరం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి కాంటెస్టెంట్, రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ ఆర్ఎస్ఎస్,మరియు బీజేపీ అధ్యక్షుడు కొండా బోయినా నాగరాజు యాదవ్,మరియు నాయకులు, వివిధ కాలనీ నాయకులు,హిందూ బంధువులు, సోదరులు , భక్తులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండలంలోని గోపులారం, టంగుటూరు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి మండలం గోపులారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, నాయకులు సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో 100 మంది శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు చేరారు. టంగుటూరు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే సాదరంగా పార్టీలో చేర్చుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలో బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్, యాదిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, కృష్ణారెడ్డి, రామకృష్ణ, పాండురంగారెడ్డి, జంగయ్య మల్లారెడ్డి, మంకీ బాలయ్య, రేసు పాండు, అంతయ్య,విజయ్ కుమార్, రఘు, తిమ్మారెడ్డి, మహిపాల్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి గాయత్రి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు లో గల గాయత్రి హాస్పిటల్స్ వారి డాక్టర్. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్. అపర్ణ ల ఆధ్వర్యంలో శుక్రవారం సింగాపురం వార్డులో ఉచిత వైద్య శిబిరం జరిగింది. కాలనీవాసులకు ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు చేశారు. అనంతరం వారికి రిపోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అశోక్ ఉన్నారు.

## కారు ఆటో ఢీకొని పాదాచారి మృతి

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**కారు ఆటో ఢీకొని పాదాచారి మృతి చెందిన ఘటన శంకర్ పల్లి మండలం మోకిల పరిధిలో శుక్రవారం జరిగింది. సిఐ వీరబాబు గౌడ్ తెలిపిన వివరాలు మిర్జా గూడ గ్రామానికి చెందిన శంకర్ సింగ్ (48) శుక్రవారం రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా శంకర్ పల్లి నుండి హైదరాబాద్ వెళ్తున్న ఆటో, మిర్జాగూడ స్టేజి వద్ద కారును ఢీ కొట్టి పాదాచారి వైపుకు వెళ్ళింది. శంకర్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.



## పత్రిక స్వేచ్ఛను హరించడం సరికాదు




**రాయికోడ్,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి అనీల్ కుమార్**
సంగారెడ్డి జిల్లా రాయికో మండల్‌సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టి పత్రిక స్వేచ్ఛను అడ్డుకోవలనుకోవడం సరికాదని జర్నలిస్ట్ సంఘాల నాయకులు రమేష్, విట్టల్, సాయిరాం శెట్కార్ లు అన్నారు. ఎడిటర్ పై కేసుల నమోదును నిరసిస్తూ నల్లబ్యాడ్జిలు ధరించి తహసీల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. తహసీల్దార్ ఆశజ్యోతికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఏపి ప్రభుత్వ పెద్దల వత్తిడి తోనే ఎడిటర్ పై వరుసగా కేసులు పెట్టి, నోటీసులు జారీ చేస్తున్నారని ఆరోపించారు. ఎడిటర్ పై కక్ష పూరిత చర్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన మీడియా స్వేచ్ఛను హరించడం పై కుట్ర కోణం ఉందన్నారు.కలానికి సంకెళ్లు వేయాలనే ప్రభుత్వ కుట్రల పై నిరసన కొనసాగిస్తామన్నారు. కార్యక్రమం లో వివిధ పత్రికా విలేకరులు పండరి, ప్రశాంత్,ఆనంద్, శ్రీనివాస్,మ్యాతరి ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## నిజమైన సంస్కృతీ, సంప్రదాయాల పునరుజ్జీవన యాత్ర "ధర్మ విజయ యాత్ర" : బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**- శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి దివ్యాశీస్సులను అందుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దంపతులు**







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
సనాతన ధర్మ పరిరక్షణ, ప్రచారం, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే లక్ష్యంగా శృంగేరీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన "ధర్మ విజయ యాత్ర"శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి కొంపల్లి ఎన్సీఎల్ కాలనీకి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన స్వాగత సేవలో భాగంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుటుంబసమేతంగా హాజరై శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి ఘనస్వాగతం పలికి జగద్గురుల అనుగ్రహభాషణంలో పాల్గొనగా శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దంపతులకు వారి దివ్యాశీస్సులను అందజేశారు.అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.వేద, శాస్త్ర, ఉపనిషత్తులపై విశాలమైన పరిజ్ఞానం కలిగిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు మా కుత్బుల్లాపూర్ ప్రాంతానికి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యానికి చేపట్టిన ఈ యాత్ర ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ, మనలోని సద్గుణాలు, సత్సంకల్పాలు పెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాచర్ల హైందవి - రవిచంద్ర శర్మ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మా రెడ్డి, కె.వెంకట్ రాంరెడ్డి, కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీకౌన్సిలర్ శిరీష ప్రవీణ్ రావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కోణార్క్ ఎలక్ట్రానిక్స్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు







**కుత్బుల్లాపూర్వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
శుక్రవారంమేడ్చల్ నియోజకవర్గం నాగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోణార్క్ ఎలక్ట్రానిక్స్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నల్ల శ్రీకాంత్ గౌడ్, ఈ.రవీందర్, కె.రాకేష్, నల్ల వేణు, నల్ల ప్రసాద్ గౌడ్, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తిదాయకంగా పలువురికి ఆదర్శంగా

**- కుచారం ఐకాన్ నేచర్ యువత**








**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
కూచారం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు బూట్ల పంపిణీ లో పాల్గొన్న నేచర్ ఐకాన్ యువత.మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు అందరికీ బూట్లు మరియు సాక్సులను కూచారం గ్రామానికి చెందిన యువ నాయకుడు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూపు మరియు మిత్రు సేవా సంస్థల సహకారంతో హెచ్సీజీ ఫౌండర్ రవీందర్, అశుతోష్, మృదుల, ప్రభాకర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవితలతో కలిసి పంపిణి చేశారు ఈ సందర్భంగా హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూపు ఫౌండర్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు బూట్లు కావాలనే అవసరాన్ని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ ప్రధానోపాధ్యాయురాలు సవిత ద్వారా మా దృష్టికి తీసుకురాగానే హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూపు సభ్యులతో కలిసి కేవలం వారం రోజుల్లోనే ఈ బూట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు 100% హాజరు నమోదు చేయాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి మంచిగా చదువుకోవాలని, 100% హాజరు ఉన్న ప్రతి విద్యార్థికి సైకిళ్లను బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా కూచారం గ్రామ యువ నాయకుడు, నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లాడుతూ కూచారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని, ఎటువంటి అవసరాలు ఉన్నా తాను, తనతో పాటు గ్రామ పెద్దలు, నాయకులు మరియు నేచర్ ఐకాన్ యువత ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ, చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించి తమ పాఠశాలకు, ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు మరియు కూచారం గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు పాఠశాల బూట్లను అందజేయడానికి సహకరించిన హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూపు ఫౌండర్ రవీందర్,అశుతోష్, మృదుల ప్రభాకర్ మరియు అడగగానే వెంటనే స్పందించి విద్యార్థులు అందరికీ బూట్లను సమకూర్చిన కూచారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ కు ప్రధానోపాధ్యాయురాలు సవిత ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత, ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దాసరి నరేష్ ముదిరాజ్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు యావపురం కృష్ణ, నేచర్ ఐకాన్ యూత్ ప్రెసిడెంట్ నాయిని నందు గౌడ్, నాయకులు అర్కల రమేష్ ముదిరాజ్, చింపుల మురళి, వడ్డే సత్యనారాయణ, ఇమ్మాన్యుయేల్,నారం రాజు,కర్రె కృష్ణ, దప్పు ఎల్లం, బంటు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దీపాల వెలుగుల్లో దివ్యంగా "దీపావళి" వేడుకలు

**- మాస్టర్ మైండ్స్ శంకర్ పల్లి మండలం మొకిల బ్రాంచ్‌లో ఘనంగా పండుగ ఉత్సవం**

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
తమసో మా జ్యోతిర్గమయ" అనే శ్లోకం నిజంగా జీవరాహిత్యానికి వెలుగును నింపే దీపావళి పండుగలో ప్రాముఖ్యతను వివరిస్తుంది. అలాంటి పండుగను మాస్టర్ మైండ్స్ శంకర్ పల్లి మండలం మొకిల బ్రాంచ్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా, వైభవంగా శుక్రవారం జరుపుకున్నారు. ఈ పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ముందస్తు దీపావళి కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, పిల్లలతో కలిసి దీపాల వెలుగుల్లో ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దీపావళి అంటే కేవలం రాకెట్‌లు కాల్చడం కాదు, అది చీకటిని తొలగించి మన జీవితంలో జ్ఞానాన్ని, నైతిక విలువలను నింపే ఓ అద్భుతమైన పర్వదినం. విద్యార్థుల్లో ఈ సందేశం వెళ్ళాలి అన్నారు. పిల్లలు సంప్రదాయ వేషధారణలో పాల్గొన్న ఈ వేడుకలో లక్ష్మీదేవి పూజ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు సాంప్రదాయబద్ధంగా పూజలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో మంత్రోచ్చారణల నడుమ లక్ష్మి దేవిని పూజించారు. అనంతరం పిల్లలు కాకరపువ్వొతులు, చిచ్చుబుడ్డులు, భూచక్కరాలు వంటి పటాకులతో ఆడుతూ పాడుతూ దీపావళి సందడిని పెంచారు. విద్యార్థుల హర్షాతిరేకంతో సాగిన ఈ వేడుకలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్, డైరెక్టర్ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.



పాఠశాలలో జరిపిన ఈ పండుగ వేడుకలు విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచేలా ఏర్పడ్డాయి.

# ఉత్సాహభరితంగా కొనసాగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలు

- అలరించిన క్యాంపు ఫైర్
- డ్యాన్సులతో అలరించిన క్రీడాకారులు
- ముగిసిన క్వాలిఫైయింగ్ మ్యాచులు
- శనివారం సెమీఫైనల్, ఫైనల్ మ్యాచులు
- తీన్మార్ డాన్స్ స్టెప్పులతో ఉర్రూతలూగించిన ఎమ్మెల్యే జిఎంఆర్









**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**పటాన్చెరువు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారి సౌజన్యంతో పటాన్చెరు పట్టణంలోని మైత్రి వేదికగా కొనసాగుతున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలు రెండవ రోజు ఉత్సాహాభరితమైన వాతావరణంలో కొనసాగాయి. రెండవ రోజు వివిధ జిల్లాల మధ్య కబడ్డీ వాలీబాల్ పోటీలలో క్వాలిఫైయంగ్ మ్యాచ్ లు ముగిసాయి. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నిరంతరాయంగా పోటీలు కొనసాగాయి. అండర్ 14 కబడ్డీ బాలుర విభాగంలో మెదక్, మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డి, బాలికల విభాగంలో నల్గొండ, వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్ జట్లు సెమీఫైనల్ కి అర్హత సాధించాయి. వాలీబాల్ అండర్ 17 బాలుర విభాగ ంలో ఖమ్మం, వరంగల్, రంగారెడ్డి, మహబూబ్నగర్ జట్లు సెమీ ఫైనల్ కి అర్హత సాధించాయి. తీన్మార్ డాన్స్ స్టెప్పులతో ఉర్రూత లూగించిన ఎమ్మెల్యే జిఎంఆర్ అలరించిన క్యాంపు ఫైర్క్రీ డాకారులను ఉత్సాహపరిచేందుకు శుక్రవారం రాత్రి మైత్రి మైదా నంలో క్యాంపు ఫైర్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల క్రీడాకారులు తమ డాన్సులతో అందరినీ అలరించారు. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహి పాల్ రెడ్డి గారు తీన్మార్ స్టెప్పులు వేసి అందరినీ ఉత్సాహ పరిచారు. శనివారం సెమీఫైనల్ తో పాటు ఫైనల్ పోటీలు జరగనున్నాయి.

# నేడు తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు పిలుపు

- బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా నిలుద్దాం



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు నిలిపివేసిన హైకోర్టు తీర్పుపై బీసీ సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 18, 2025 (శనివారం) రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చారు.బీసీ జేఏసీ , మీ కుల సంఘాలతో ఈ బంద్‌కు మద్దతు ప్రకటిస్తూ, “బీసీ సమాజ హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలి. ఇది కేవలం ఒక బంద్ కాదు మన స్వాభిమాన పోరాటం” అని పిలుపునిచ్చారు.బీసీ విద్యార్థి సంఘాలు కూడా ఈ బంద్‌కు మద్దతు తెలుపుతూ, రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు స్వచ్ఛందంగా తరగతులు, కార్యక్రమాలు నిలిపివేసి ఐక్యతను ప్రదర్శించాలని కోరాయి. విద్యార్థులే సమాజ భవిష్యత్తని, వారి మద్దతు ఈ ఉద్యమానికి బలాన్నిస్తుందని నాయకులు పేర్కొన్నారు.బంద్‌ను శాంతియుతంగా విజయవంతం చేయాలని, అలాగే బీసీ సమాజానికి సమాన హక్కులు, సరైన ప్రతినిధిత్వం కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రెటరీ శివ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపురం బాలరాజు గౌడ్, బిజెపి తూప్రాన్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్,తూప్రాన్ టిఆర్ఎస్ పార్టీ 15 వార్డ్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పూర్‌లో హూ వెల్ లైఫ్ సైన్సెస్ ల్యాబ్ ప్రారంభోత్సవం

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు నియోజకవర్గంలోని సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైస్ పార్క్‌లో ఏర్పాటు చేసిన హూ వెల్ లైఫ్ సైన్సెస్ కెమిస్ట్రీ ల్యాబ్‌ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో కేటీఆర్ మాట్లాడుతూ మెడికల్ డివైస్ పార్క్ తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధికి నూతన దిశ చూపుతోంది. ప్రపంచ స్థాయి కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడం గర్వకారణం. యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.





# చర్లపల్లి నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా. అభివృద్ధే ప్రథమ లక్ష్యం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ, నాగార్జున నగర్, మీనాక్షి నగర్ లో 1 .15 కోట్ల రూపాయల నిధులతో మంజూరు ఐన పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కప్రా మున్సిపాలిటీ ఇంటి నిర్మాణ అనుమతుల్లో కనబడుతున్నా గోల్ మాల్

- అనుమతుల్లో ఉన్నది ఒకటి, నిర్మాణం చేసేది మరొక్కటి
- నివాసానికి అనుమతులు, వ్యాపార సముదాయంగా నిర్మాణం
- లితూతూ మంత్రంగా సోకాజ్ నోటీసులు, పనులు యథాతథం

**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మున్సిపాలిటీ లో ఇంటి నిర్మాణ లలో అంతులేని విధంగా అవకతవకలు చాలా జరుగుతున్నాయి. ఎక్కడో ఒక చోట పత్రిక విలేకర్లు ప్రశ్నించినప్పుడు తూతూ మంత్రంగా సోకాజ్ నోటీసులు ఇచ్చిసే చేతులు దులుపు కొంటున్నారు.నోటీసులు ఇచ్చినా ఎదవిదిగా అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉంటాయి. నోటీసులు కాగితాలకే పరిమితమయ్యాయి. అక్రమ నిర్మాణా దారులకు మున్సిపాలిటీ అధికారాలు అంటే లెక్కలేనట్టుగా , అవహేళనగా మారాయి. ఇందుకు కారకులు ఎవరూ అనేది పునరాలోచన కప్రా మున్సిపాలిటీ అధికారులు చేయాలి. ఇలాంటి విధానాల వల్ల అధికారులు అవినీతికి పాల్పడుతున్నారా? అని మున్సిపాలిటీ ప్రజలు కు అనుమానాలు కలుగుతున్నాయి. ఇలాంటి వార్త కథనాలు కో కొల్లలుగా వచ్చినప్పటికీ ఎంతవరకు చర్యలు తీసుకుంటున్నారు అనేది ప్రశ్నార్థకం. అయిన వీటిపై విచారణ చేసేది ఎన్నడూ?అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేది ఎన్నడూ ?అని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటి కైనా అధికా రులు స్పందించి ప్రతి అక్రమ నిర్మాణాల పై పైలెట్ ప్రాజెక్ట్ తరహా లో విచారణ చేపట్టాలని, మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.











# ఒత్తుకుండ

గుడిశె అంటుకుంది. బయట గట్టేసిన మేకలు, మంటల అగడుకు తల్లడిల్లి మబ్బును దాకేటట్టు వొర్రుతాన్నై. అగ్గి శిమ్మికొచ్చి ఆకలాకలని దొరికిందల్ల మింగుకుంట..‘పేదింటి బక్కపీనుగా.. భలే రుషిగ ఉన్నవే!’.. అంటూ లొట్టలేసుకుంట, గుడిశెలున్న రేణుకను బూడిజ్జేసింది!



కానీ, మూలకున్న ఒత్తుకుండ.. అగ్గిని అంగిలెక్క గప్పుకొని ఎదురొడ్డి నిలబడ్డది. ఒళ్లంతా పేదోడి కట్టాన్ని నల్లటి మశిజేషి ఈర తిలకం దిద్దుకున్నది.
‘కడుపును మసిలిచ్చి, కడజాతోడికి కాసిన్ని మెతుకులెట్టి, కడుపుల బెట్టుకొని సాకుతా! అంటరాని, అవమానపు దురాగతాలపై నా బిడ్డలు గెల్శేదాక.. పేదోడికి పెద్దన్నగా నేనుంట!’ అంటంది.“దీంట్ల బువ్వ, కూర బెట్టిన. పొద్దుబూకీ సుతరా.. మిగిల్తే మల్లబెడుతా.. సరేనా? ఎవ్వల్లేంది జూసి గిన్నెలు దెచ్చియ్యి. ఇగబో.. మా అత్త జూడకముందే! మల్ల ‘గిన్నెలెటు?’ అంటది. ఒచ్చేటప్పుడు మౌనికని సుత దీస్కరా. పనంత ఆన్నేబన్నది.. మా అవ్వగని! జర మర్శిపోకు”.. రాధ నవ్వింది.“ఒత్తం తీయమ్మ.. గట్లెందుకంటవ్! కషేపు మా ఉందునుగని.. కుమ్మరి సమ్మక్కొళ్ల ఇంటికి బొయ్ కుండ దెచ్చుకోవాలే. నిన్న మేకలు అటుర్కి ఇటుర్కెనో.. ఏంపాడో!? ఒత్తుకుండ బల్గింది. ఒక్కడుగు అటుబొయ్యొచ్చి.. మేకల్ని సారన్నకు వొప్పజెప్పి, పోర్ని తీస్కొని దబ్బిన్నె వొత్తతీయమ్మ” గిన్నెలు బట్టుకొని కదిలింది రేణుక.ఆనాడు సాయంత్రం..పనంత ఒడగొట్టి రేణుక, మౌనిక అరుగుమీద కూకున్నరు.“ఇప్పుడు కష నిమ్మలంగుందే పాణం! మాపటిల్లి, మా అత్త ఊరికి బోయింది. దానొర్రుడుకు తలకాయ నొచ్చు. కషేపు ఉప్పసబోను ముచ్చటసుత బెట్టనియ్యది.. ఇందాకనే రాజన్న (రాధ భర్త) గుడ పట్నం బోయిండు. ఎప్పుడొత్తడో తెల్వది. వొచ్చేదాకా ఉండరాదుల్లె జర!” అంటూ సాట నిండా అల్లమెల్లిగడ్డ దెచ్చి.. ముందటేశి పక్కనే అరుగు మీద కూకున్నది రాధ.“వావ్వో.. ఎవలన్న జూత్తే ఏమన్నున్నదానుల్లా? మా పక్కపొంటి కూకుంటే ఏమనుకుంటరు జనం” నవ్వింది రేణుక.
“ఎమ్మో.. తియ్యే! ఏమన్న అనుకోని! ఇయ్యాలేమన్న కొత్తనా? ఐదేండ్ల సంది సూత్తలేరా! నా పెండ్లయినకాంచి నువ్వు ఇంట్లనే తినబడితివి. ఇంట్ల మన్శిలెక్క..” అంది రాధ.ఆళ్ల ముచ్చటిని నవ్వింది మౌనిక.“నువ్వు అయ్యేపాటికే నన్ను పాపమన్నవ్.. ఎన్నడన్న ఒక్క మాటన్నవ!? మొన్న మీ యారాలు ఇంట్ల పనంత జేపిచ్చుకొని.. గిన్ని మంచిళ్లు సుత బోయలేదమ్మా! మల్ల, ఏం పని జేశినవని కడిగి కంపల బోసింది. సోలెడు బియ్యమే పెట్టింది, అస్సుత మొత్తం పురుగె” రేణుక మాట్లాడుతంటనే..“అదెపాయే.. గా ముచ్చట బంజెయ్యిగ..! యాడాదికోనాడు అన్నట్టు గూసుంటం.. గిట్ల తీర్కగా. పాటలో, గీటలో బాద్రాదే జర! మస్తు రోజులైతంది నీ గొంతినక” అంది రాధ.‘నేను పాడనా!’ అన్నట్టు సైగజేసింది మౌనికముగ్గురు నవ్విర్రు..(మౌనిక పుట్టుకతో మూగ. కానీ, విన పడ్తది. భాష సుత తెల్తది)“ముందుగాల బడి దప్పిచ్చుడు బంజేత్తే.. రాసుడన్న వొచ్చిపాడైతది. అవ్వయ్యను వొదిలిబెట్టి నా ఎంబడిబడితే ఏమొత్తది!” రేణుక కసురుకుంది.
“ఏమనకే దాన్ని! మీ బోటోల్లు సదువుడే గగనం. సరే.. సదివి పట్నంబోయి ఎదుగుదామంటే, కులంజూపి కింద పడేశుడే.. అరిగోస బడాలే! అసొంటిది, అదాడివిల్ల.. మల్ల యెడ్డిది! సదివేంజేత్తది? ఆడివిల్లల బతుకే గట్ల.. అది పేదింటి పిల్లయినా.. పెద్దింటి పిల్లయినా.. గదే కథ! నేనంతో ఇంతో సదివితిని. ఏంజేత్తన్న? ఇంట్లనే పడుండాలే. పేరుకు పెద్దిల్లు, సూత్తె మారాణి! ఇంట్లకెల్లి బైటికి బోలేను. మీ లెక్క బైటికి బోవాలే.. పొలాలు జూడాలే, ముచ్చట్లు బెట్టాలే.. ఐతదానే? గుడ్డిలో మెల్లలెక్క కష నీది, దాందేనే బతుకంటే.. ఏ బాధ లేకుండా!” ఇద్దరికేసి సూశింది రాధమ్మ.“ఓషినీ అన్నాలం పాడుబడ! అట్ల అనిపిత్తందానమ్మా నీకు.. ఇప్పుడేంది.. పోరి సదువుకోవద్దు” నోరు లేపింది రేణుక.“ఆగంగాకే! నువ్వన్నట్టు సదువుకుంటనే మంచిది” అంది రాధమ్మ.రేణుకను జూషి సైగలు జేశింది మౌనిక. రాధకర్థంగాలే.“నాకు సదువొచ్చు.. కథలు రాత్త, బొమ్మల్సుత గీత్త.. రాతల జూపియ్యనా మాటలు?” మౌనిక అంటందని, రేణుక చెప్పంగనే.. ముగ్గురు నవ్వేశారు.“ఓయమ్మనే! తెలివిగల్ల పిల్లే! నీ సైగలు నాకేడ దెల్తయ్ గానీ.. ఈ యేడు పదెల్లి సూపెట్టు. మంచి బట్టల్గొంట.. సర్నా?” మౌనిక తల మేకాలున్నాయో మాయల మేకాలున్నాయో.. మేక నోట్లె రాముని%ా%”పాటను మధ్యలోనే నీళ్లబెట్టిండో?” అంది రేణుక.“అయింత బాడకవోతివే.. ముద్దుగున్నది పాట” అంది రాధ.“అయినున్నప్పుడు.. గీ పాట్నే బాడేటోడు. ‘పోరగండ్లు పుడితే వాళ్లకు గీ పాట్నె బాడాలే!’ అనేటోడు. మాకొక్క పోరన్నన్న ఇయ్యకబాయె ఎల్లవ్వ తల్లి. ఐన సంకకి జమిడిక ఏస్కొని పాటవాడితే లందె గోలెంలున్న ఎల్లవ్వ తల్లి లేశి, గజ్జెగట్టి శిందులెయ్యాలే. పతేట పండుగనాడు బైండ్ల ఈరన్న, ఎల్లమ్మేషం గట్టి, బలి జల్లితే.. ఊరంతూగాలే. నన్నన్నాలం జేసి.. ఊరవుతల ఒక్కదానివే ఎల్లమ్మ కట్టాలు బడవే అని పైకిబాయె”“బసెక్కి బోతంటే.. గంత కొసకు గుడిశెను జూశినప్పుడల్లా బయమైతదే రేణుక.. అసలు ఎట్లుంటన్నవే? వావ్వో నేనైతె సత్తును!”

# తొక్కిసలాట తర్వాత కర్ణాటక కేబినెట్ కీలక నిర్ణయం



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాట సంఘటన తరువాత, బెంగళూరులోని ఎం.చిన్న స్వామి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సామర్థ్యం, భద్రతపై తీవ్ర అనుమా నాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలో గురువారం (అక్టోబర్ 16) జరిగిన కర్ణాటక మంత్రివర్గం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. బెంగళూరు నగరంలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా సముదాయం నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బెంగుళూరు జిల్లాలోని ఆనేకల్ తాలూకాలో ఈ భారీ ప్రాజె క్టును నిర్మించనున్నారు. సుమారు రూ.2,350 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా సముదాయాన్ని నిర్మిం చడానికి మంత్రివర్గం గురువారం ఆమోదించింది. ఈ వివరాలను సమావేశానంతరం మంత్రి హెచ్.కె. పాటిల్ వెల్లడించారు. ఇండ్లవాడి గ్రామంలోని సూర్యనగర్ నాల్గవ దశ విస్తరణలో మొత్తం 75 ఎకరాల విస్తీర్ణంలో ఈ స్టేడియం నిర్మించాలని గృహనిర్మాణ శాఖ ప్రతిపాదించింది. దీనికి కేబినెట్ ఆమోదం తెలిపింది.కర్ణాటకలో మైసూర్, తుమకూరులలో నిర్మాణంలో ఉన్న స్టేడియంల తర్వాత, ఇది రాష్ట్రంలో మూడవ అంతర్జాతీయ స్టేడియం కానుంది. గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ఈ ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. కొత్తగా నిర్మించబోయే ఈ స్టేడియం 80,000 మంది ప్రేక్షకుల కెపాసిటీ కలిగి ఉంటుంది. అంతేకాకుండా, ఇది 24 ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలకు అవసరమైన సౌకర్యాలను కలిగి ఉంటుంది. అదనంగా 3,000 సీట్ల కెపాసిటీ గల ఒక అసెంబ్లీ హాల్ కూడా నిర్మించనున్నారు. ఇంటర్నేషనల్ లెవల్ సౌకర్యాలతో ఇది దేశంలోనే అతి పెద్ద క్రీడా సముదాయాల్లో ఒకటిగా నిలవనుంది.బెంగుళూరులో ప్రస్తుతం ఉన్న ఎం. చిన్నస్వామి స్టేడియం కేవలం 38,000 మంది ప్రేక్షకులను మాత్రమే అనుమతించగలదని గృహనిర్మాణ శాఖ డాక్యుమెంట్లు పేర్కొంటున్నాయి. చిన్న నగరాలు కూడా దీనికంటే పెద్ద స్టేడియంలను కలిగి ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఇటీవల రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ గెలుపు తర్వాత జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన తరువాత చిన్నస్వామి స్టేడియంలో ఇంటర్నేషనల్ మ్యాచులు జరుగలేదు. ఈ ఘటన, స్టేడియం కెపాసిటీ పై ఉన్న ఆందోళనల కారణంగానే ప్రభుత్వం ఈ కొత్త, పెద్ద స్టేడియం నిర్మాణానికి చొరవ తీసుకుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కోసం డీపీఆర్, ఫీసబిలీటీ స్టడీ రెడీ చేయాలని సంబంధిత శాఖను మంత్రివర్గం ఆదేశించింది.

# భారత్‌తో వన్డే సిరీస్ మొదలుకాక ముందే ఆస్ట్రేలియాకు షాక్



భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కావడానికి సరిగ్గా రెండు రోజుల ముందు ఆస్ట్రేలియా జట్టుకు ఒక పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆల్‌రౌండర్ కేమరూన్ గ్రీన్ గాయం కారణంగా ఈ వన్డే సిరీస్ మొత్తం నుంచి వైదొలిగాడు. కండరాల పట్టేయడం కారణంగా అతడు ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అయితే, అతడి స్థానంలో మరొక స్టార్ బ్యాట్స్‌మెన్ మార్నస్ లబుషేన్?కు ఆస్ట్రేలియా వన్డే జట్టులో చోటు దక్కింది. కేమరూన్ గ్రీన్ కండరాల పట్టేయడం కారణంగా భారతతో జరిగే ఈ వన్డే సిరీస్‌కు దూరం అయ్యాడు. ఈ నిర్ణయం వెనుక ముఖ్య కారణం ఏమిటంటే. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్?కు ముందు సెలక్టర్లు ఎటువంటి రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడలేదు. ఆస్ట్రేలియా టీం ఒక ప్రకటనలో.. "కేమరూన్ గ్రీన్ కొంతకాలం రిహాబిలిటేషన్ పూర్తి చేస్తాడు. ఆ తర్వాత యాషెస్ సిరీస్‌కు సిద్ధమయ్యేందుకు షెఫీల్డ్ షీల్డ్ మూడవ రౌండ్‌లో ఆడటానికి ప్రయత్నిస్తాడు" అని తెలిపింది.కేమరూన్ గ్రీన్ స్థానంలో ఆస్ట్రేలియా వన్డే జట్టులో మార్నస్ లబుషేన్ చోటు దక్కించుకున్నాడు. లబుషేన్ గురువారం క్వీన్స్‌లాండ్ తరఫున షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లో 159 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దేశవాళీ సీజన్‌లో ఇది మార్నస్ లబుషేన్‌కు నాలుగవ సెంచరీ కావడం విశేషం. 31 ఏళ్ల లబుషేన్ ఇప్పటివరకు 66 అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌లు ఆడి, 34.64 సగటు, 83.56 స్ట్రైక్ రేట్‌తో 1871 పరుగులు చేశాడు.మార్నస్ లబుషేన్ భారత్‌పై కూడా అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అతను భారత్‌పై ఇప్పటివరకు 15 వన్డే మ్యాచ్‌లు ఆడి, 13 ఇన్నింగ్స్‌లలో 474 పరుగులు చేశాడు. ఇందులో 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గత ఏడాది 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో కూడా మార్నస్ లబుషేన్ 58 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి ఆస్ట్రేలియా గెలుపులో కీలక పాత్ర పోషించాడు. దీంతో గ్రీన్ స్థానంలో లబుషేన్ రాక భారత జట్టుకు అంత తేలికైన విషయం కాదని తెలుస్తోంది.భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ షెడ్యూల్:మొదటి వన్డే: అక్టోబర్ 19 (పెర్త్)రెండవ వన్డే: అక్టోబర్ 23 (అడిలైడ్)మూడవ వన్డే: అక్టోబర్ 25 (సిడ్నీ)ఈ మూడు మ్యాచ్‌లు భారత సమయం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవు తాయి. 8:30 గంటలకు టాస్ పడుతుంది. భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (ఉప-కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మొహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.ఆస్ట్రేలియా వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కారీ, కూపర్ కోనొలీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, మార్నస్ లబుషేన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మిచెల్ ఓవెన్, మాట్ రెన్‌షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, మాథ్యూ కునేమన్, జోష్ ఫిలిప్.

# మ్యాచ్‌కు ముందు రోజు రాత్రంతా రోదనే



ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ విజయాల్లో టీమిండియాకు కీలకంగా నిలిచిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి. అయితే, కీలక మ్యాచ్‌లకు అతడు ఎలా సిద్ధమవుతాడో తాజాగా చెప్పుకొచ్చాడు. 'కొత్త మ్యాచ్‌లకు ముందు నేను చాలా ఇబ్బంది పడతాను. టోర్నీ ముందు రోజు రాత్రంతా రోదిస్తా. రేపేమవుతుందో, ఎలా గడుస్తుందో అన్న ఆలోచనలు నన్ను కుదిపేసాయి' అని చెప్పుకొచ్చాడు. ప్రతి టోర్నీకి ముందు ఇలాగే జరుగుతుందని అన్నాడు. క్రికెట్ టాక్ షో 'బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్'లో ఈ కామెంట్స్ చేశాడు ఇటీవల కాలంలో టాప్ బౌలర్‌గా కూడా వరుణ్ చక్రవర్తి పేరు తెచ్చుకున్నాడు. ఈ గుర్తింపుపై కూడా అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేను ఇప్పుడు చెస్‌ను ఫాలో అవుతున్నాను. ఇటీవల గుకేశ్ వరల్డ్ చాంపియన్ షిప్ గెలిచినప్పుడు ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తాను వరల్డ్ ఛాంపియన్ అయినా మాగ్నస్ కార్ల్‌సన్ నెం.1 ప్లేయర్ అని ప్రతి ఒక్కరు భావిస్తారని అన్నాడు. నేనూ అంతే.. ఇప్పుడు నేను నెం.1గా ఉండొచ్చు కానీ బుమ్రా టాప్ ప్లేయర్ అని ప్రతి ఒక్కరికీ తెలుసు' అని వ్యాఖ్యానించాడు.ఇటీవల జట్టు విజయాల్లో వరుణ చక్రవర్తి కీలక పాత్ర పోషిస్తూ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్‌లోకి వచ్చాడు. దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో కీలక సమయంలో పాక్ ప్లేయర్లను ఔట్ చేసి ప్రత్యర్థి పతనానికి బాటలు పరిచాడు. వరుణ్ రెండు వికెట్లు తీసుకున్నాక పాక్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. 113/1 దశ నుంచి 146 పరుగులకే ఆలౌట్ అయిపోయింది.ఇక మైదానంలో దూకుడు కనబరచడమే కాకుండా సోషల్ మీడియాలో తన మాటలు, కామెంట్స్‌తోనూ వరుణ చక్రవర్తి దుమ్మురేపు తుంటాడు. ఆసియా కప్‌ను పీసీబీ చీఫ్ తీసుకెళ్లిపోయినా డోన్ట్ కేర్ అంటూ అతడు పెట్టిన పోస్టు తెగ వైరల్ అయ్యింది. మ్యాచ్ అనంతరం అతడు టీకప్పు పట్టుకుని ఓ ఫొటో దిగి సోషల్ మీడియాలో పంచుకున్నాడు. 'ప్రపంచం అంతా ఒకవైపు, నా దేశం ఒక వైపు.. జైహింద్' అంటూ అతడు పెట్టిన పోస్టు అప్పట్లో తెగ వైరల్ అయ్యింది.

# అదృష్టాన్ని తెచ్చే ధంతేరస్



ధంతేరస్ దీపావళి పండుగకు ముందు త్రయోదశి నాడు వస్తుంది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు ధంతేరస్ పర్వదినం జరుపుకుంటారు. అందుకే ధంతేరస్‌ను ధనత్రయోదశి అని కూడా పిలుస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 18న ధంతేరస్ వచ్చింది. ధంతేరస్‌తోనే దీపావళి పండుగ వేడుకలు మొదలవుతాయి. ఐదు రోజుల పాటు సాగుతాయి.ధంతేరస్ అంటే.అంతేకాదు.. దీపావళికి ముందు వచ్చే ఈ త్రయోదశిని ధంతేరస్.. ధనత్రయోదశి.. చోటీ దీపావళి అంటారు. ధనత్రయోదశి అంటే సంపద, శ్రేయస్సు పెంచే త్రయోదశి అని అర్థం. ధంతేరస్ నాడు ధన్వంతరికి, కుబేరుడితోపాటు లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. దేవదానవులు సముద్ర మధనం చేస్తున్న వేళ.. ధన్వంతరి భగవానుడి చేతిలో కలశంతో దర్శనం ఆచ్చారని అంతా నమ్ముతారు. మరి కొన్ని చోట్ల అపమృత్యు నివారణ కోసం దీపాలను వెలిగించడం సంప్రదాయం. ధనత్రయోదశినే కొన్ని ప్రాంతాల్లో 'యమ త్రయోదశి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున సాయంత్రం భక్తులందరూ లక్ష్మీదేవిని పూజిసారు. ఇంటి చుట్టూ దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. ఈ పూజలో భాగంగా గోధుమ, పెసలు, మినుములు, కందులు, బార్లీ మొదలైన వాటిని అమ్మవారికి సమర్పిస్తారు. అలాగే అపమృత్యు నివారణ కోసం నూనెతో దీపం వెలిగిస్తారు. దీనినే 'యమదీపం' అని కూ డా అంటారు.'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుఇక ధంతేరస్‌ను ధనలక్ష్మిని ఆరాధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూజించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుందన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ధనత్రయోదిసాయంత్రం భక్తులందరూ లక్ష్మీదేవిని పూజిసా రోజున కొంచెంకానీ బంగారం, వెండి కొనుగోలు చేస్తుంటారు ప్రజలు. ఇక వ్యాపారులు కొత్త ఒప్పందాలు చేసుకోవాలన్నా, నూతన వ్యాపార లావాదేవీలకు శ్రీకారం చుట్టాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా 'ధన్‌తేరస్' అనువైన రోజగా భావిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ధంతేరస్‌ను 'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుగా భావిస్తారు.బంగారం కొంటే శుభం.ధంతేరస్ నాడు బంగారం, వెండి.. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తే కలిసిరావడంతోపాటు శుభప్రదం అని చెబుతారు. ఇది సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఈ రోజు ఏం కొనుగోలు చేసినా రెట్టింపవుతుందని విశ్వాసం. అందుకే ఈ పర్వదినం నాడు బంగారం, వెండితోపాటుగా ఇంట్లోకి అవసరమైన ఇతర వస్తువులను కూడా కొనుగోలు చేస్తారు.లక్ష్మి, గణేశుడి విగ్రహాలు కొనొచ్చు.బంగారం, వెండి వస్తువులతోపాటు వెండి లక్ష్మి, గణేశుడి విగ్రహాలను కొనుగోలు చేయవచ్చు. చీపురును లక్ష్మీదేవి రూపంగా పరిగణిస్తారు. ఈ రోజు చీపురు కొనడంతో పేదరికం, కష్టాలు, అనారోగ్య సమస్యలతోపాటు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని ప్రతీతి. వాహనం కొనడం కూడా శ్రేయస్కరమే.

# ధనత్రయోదశికి ముందు భారీగా పెరిగిన బంగారం ధర



బంగారం భగభగమండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ.1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది.ధనత్రయోదశి కి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఇవాళ ఒక్కరోజే ఏకంగా రూ.3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ.1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ.1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా-అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధాన కారణాలుగా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకు పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు.అంతేకాదు, రేపు (అక్టోబర్ 18) ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆరోజు బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

# ఇంట్లోనే ఉంటూ నెలకు రూ.50 వేలు సంపాదించే బిజినెస్ ఐడియా



చాలా మంది మహిళలు ఇంటిపట్టున ఉంటారు. ఇంటి పని పూర్తి చేసి, పిల్లలుంటే స్కూల్స్‌కు పంపించేసి.. ఆ తర్వాత కాస్త రెస్ట్ తీసుకుంటూ ఉంటారు. అయితే ఈ ఖాళీ టైమ్‌లో కూడా ఏదో ఒక పని చేస్తూ తమ కాళ్లపై తాము నిలబడటంతో పాటు, కుటుంబానికి ఎంతో కొంత అండగా ఉండాలని అనుకుంటారు. అలాంటి వారికి కోసం ఒక అద్భుతమైన బిజినెస్ ఐడియా గురించి తెలుసుకుందాం.. సందర్భం ఏదైనా కేక్ కట్ చేయడం కామన్ అయిపోయింది. చాలా మంది కేక్ కటింగ్‌ను చాలా ఎక్కువగా ఇష్టపడుతున్నారు కూడా. ఒకప్పుడు కేవలం పుట్టినరోజు మాత్రమే కేక్ కటింగ్ సెలబ్రేషన్స్ అనేవి ఉండేవి ఇప్పుడు ప్రతి సందర్భంలో కూడా కేక్ కటింగ్ సెలబ్రేషన్స్ చేస్తున్నారు. ఇప్పుడు అందరిలో ఉన్న ఈ ఇష్టాన్నే మహిళలు తమ బిజినెస్‌గా మార్చుకోవచ్చు. ఇంటి వద్ద ఉంటూనే కేక్ బిజినెస్ చేయడం వల్ల చక్కటి ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. కేక్ తయారీలో అత్యంత ముఖ్యమైనది, డిజైనింగ్ అని చెప్పవచ్చు. కేక్ బేస్ తయారు చేసుకున్న తర్వాత దాని మీద క్రీమ్ తో చేసే డిజైనింగ్ అనేది అత్యంత కీలకం. కేక్ తయారీలో మెలుకువలను మహిళలు నేర్చుకున్నట్లయితే ఈ బిజినెస్ లో చక్కగా రాణించవచ్చు అని చెప్పవచ్చు.ఈ బిజినెస్ కోసం మీ ఇంట్లోనే ఒక గదిని కేక్ తయారీ కోసం కేటాయిస్తే మంచిది. దీంతోపాటు ఓవెన్ కొనుగోలు చేసుకున్నట్లయితే కేక్ బేస్ తయారు చేసుకోవచ్చు. అలాగే ఇతర పదార్థాలను బయట కొనుగోలు చేయాల్సి ఉంటుంది అందులో ముఖ్యంగా క్రీము, ఫుడ్ కలర్స్ ఉంటాయి. వీలైతే కేక్ తయారీ కోసం మీరు శిక్షణ పొందినట్లయితే చక్కగా ఈ రంగంలో రాణించవచ్చు. శిక్షణ కోసం హోటల్ మేనేజ్మెంట్ సంస్థలు, వృత్తి విద్య నైపుణ్య శిక్షణ సంస్థలు కేక్ తయారీలో శిక్షణ అందిస్తుంటాయి. కేక్ తయారీలో అత్యంత ముఖ్యమైనది క్వాలిటీ మెయింటైన్ చేయడం అని చెప్పవచ్చు. మీరు మంచి క్వాలిటీ టేస్ట్ మెయింటైన్ చేసినట్లయితే కేక్ తినేందుకు ఎక్కువగా జనం ఇష్టపడుతుంటారు. ఇక కేక్ సేల్స్ విషయానికి వచ్చినట్లయితే ఆన్లైన్ ద్వారా మీరు కేక్స్ విక్రయించినట్లయితే మంచి ఆదాయం పొందవచ్చు.

# విప్రో ఆదాయం రూ.22,697 కోట్లు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికానికి (క్యూ2) విప్రో ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన ఒక శాతం పెరిగి రూ.3,246.2 కోట్లుగా నమోదైంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి కంపెనీ లాభం రూ.3,208.8 కోట్లుగా ఉంది. ఈ క్యూ2లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 1.7 శాతం పెరిగి రూ.22,697.3 కోట్లకు చేరింది. ఈ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంతో పోలిస్తే మాత్రం విప్రో లాభం 2.5 శాతం తగ్గగా.. ఆదాయం 2.5 శాతం పెరిగింది. ఈ క్యూ2 ఆదాయంలో 34.3 శాతం బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫఎసఐ) రంగం నుంచి సమకూరింది. కన్స్యూమర్ 18.2 శాతం, ఎనర్జీ, మాన్యుఫాక్చరింగ్ అండ్ రిసోర్సెస్ 17.4 శాతం, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్స్ 15.6 శాతం, హెల్త్‌కేర్ రంగం నుంచి 14.5 శాతం రెవెన్యూ లభించింది.ఏఐ సేవల కోసం విప్రో ఇంటెలిజెన్స్‌కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక సేవలను మరింత విస్తృతం చేసేందుకు విప్రో ఇంటెలిజెన్స్‌ను ప్రారంభించింది సంస్థ. ఏఐ పవర్డ్ ప్లాట్‌ఫామ్స్, పరిష్కారాలు, ఆఫరింగ్స్‌తో కూడిన ఈ ఏకీకృత సూట్ ద్వారా కంపెనీ తన క్లయింట్లకు సమగ్ర స్థాయి ఏఐ సేవలందించనుంది. క్లయింట్లు ఏఐ సంబంధిత ప్రాజెక్టులపై ఎక్కువగా వెచ్చిస్తున్నారని విప్రో సీఈఓ, ఎండీ శ్రీనివాస్ పల్లియా అన్నారు.జేఎసడబ్ల్యూ ఎంజీ మోటార్ మార్కెట్లోకి విండ్సర్ ఇన్‌స్పైర్ ఎడిషన్‌ను తీసుకువచ్చింది. హైదరాబాద్‌లోని పీపీఎస్ మోటా ర్స్ ఎల్‌బీనగర్ షోరూమ్‌లో జేఎసడబ్ల్యూ ఎంజీ

# ఇదెక్కడి ట్విస్ట్ ఎల్లమ్మ ప్రాజెక్ట్ ఇప్పుడు మ్యూజిక్ డైరెక్టర్ చెంతకి



టాలీవుడ్‌లో రెండు సంవత్సరాలుగా చర్చల్లో ఉన్న ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' మరోసారి వార్తల్లో నిలిచింది. 'బలగం' చిత్రంతో దర్శకుడిగా సూపర్ హిట్ అందుకున్న వేణు యెల్దండి ఈ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నారు. అయితే ప్రాజెక్ట్ ప్రకటించి దాదాపు రెండేళ్లు గడిచినా ఇప్పటికీ పట్టాలెక్కలేదు. 'బలగం'తో పెద్ద విజయం సాధించిన తర్వాత వేణు రెండో సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చాలా మంది నిర్మాతలు అడ్వాన్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, వేణు మాత్రం తన గురువు దిల్ రాజు బ్యానర్‌లోనే ఈ సినిమా చేయాలని నిర్ణయిం చుకున్నారు. 'ఎల్లమ్మ' కథ సిద్ధమైనా హీరో మాత్రం ఇప్పటివరకు ఫిక్స్ కాలేదు.మొదట ఈ సినిమాను నానితో చేయాలని నిర్మాతలు అనుకున్నారు. కానీ ఇతర కమిట్మెంట్స్ కారణంగా నాని ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత నితిన్ పేరు వినిపించింది. ఓ దశలో అధికారిక ప్రకటన కూడా వచ్చింది. అయితే 'తమ్ముడు' ఫలితం ఆశించినంతగా రాకపోవడంతో, బడ్జెట్ ఇష్యూల కారణంగా నితిన్ కూడా ప్రాజెక్ట్ నుంచి వైదొలిగినట్లు టాక్ వచ్చింది. తరువాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పేరు వినిపించింది, కానీ అది కూడా కేవలం రూమర్‌గానే మిగిలిపోయింది. ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాకు హీరోగా ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ను తీసుకోవాలని ఆలోచిస్తున్నారట. వేణు యెల్దండి దర్శకత్వంలో, దిల్ రాజు నిర్మాణంలో డీఎస్పీ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.డీఎస్పీని హీరోగా చూడాలనే ఆలోచన చాలా కాలంగా టాలీవుడ్‌లో వినిపిస్తూనే ఉంది. అయితే ఇప్పటివరకు అది నిజం కాలేదు. ఈసారి మాత్రం వేణు %–% దిల్ రాజు కాంబోలో 'ఎల్లమ్మ' ద్వారా ఆయన నటుడిగా పరిచయం కానున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ వార్తపై ఇప్పటివరకు అధికారిక నిర్ధారణ రాలేదు. అయినప్పటికీ, వేణు రెండో సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందో, ఎవరే హీరోగా ఫైనల్ అవుతారో తెలుసుకోవాలని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'బలగం' తర్వాత వేణు యెల్దండి తెరకెక్కించే 'ఎల్లమ్మ'లి ప్రాజెక్ట్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అనే ప్రశ్న టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. నాని, నితిన్‌ల తర్వాత ఇప్పుడు దేవిశ్రీ ప్రసాద్ పేరు వినిపించడంతో ప్రాజెక్ట్‌పై మరింత ఆసక్తి పెరిగింది.

# ఫ్రేమ్‌లోకి వచ్చిన మరో హీరోయిన్



టాలీవుడ్ సూపర్‌స్టార్ అక్కినేని నాగార్జున ప్రస్తుతం తన సినీ కెరీర్‌లో కీలక మైలురాయిగా నిలిచే 100వ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటివరకు 99 సినిమాల్లో నటించిన నాగార్జునకు ఈ చిత్రం ప్రత్యేకం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా ఆయన కెరీర్‌లో ల్యాండ్‌మార్క్ మూవీగా నిలవనుందని విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటివరకు వచ్చిన టాక్ ప్రకారం, ఈ సినిమాకు "లాటరీ కింగ్" అనే టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. మూవీ కథ రాజకీయ నేపథ్యంలో సాగనుందని తెలుస్తుంది. చిత్రంలో నాగార్జున ద్విపా త్రాభినయం చేయబోతున్నారట.ఒక పాత్రలో సాధారణ వ్యక్తిగా, మరొకటి రాజకీయ నాయకుడిగా కనిపించనున్నాడట.అంతేకాదు చిత్రంలో ముఖ్యమంత్రి పాత్రలో మరో స్టార్ హీరో క్యామియో ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. హీరోయిన్ల విషయంలోనూ అనేక రూమర్లు వినిపిస్తున్నాయి. మొదట సీనియర్ నటి టబు నటించే అవకాశం ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె తప్పుకున్నట్టు సమాచారం. ఆ తర్వాత లేడీ సూపర్‌స్టార్ నయనతార ను తీసుకోవాలని మేకర్స్ పరిగణించినట్లు వార్తలొచ్చాయి. అయితే, చివరికి అనుష్క శెట్టి కీలక పాత్రలో నటించబోతున్నారని సమాచారం. 'బాస్' చిత్రంలో నాగార్జున అనుష్క కెమిస్ట్రీ మంచి గుర్తింపు పొందింది, కాబట్టి ఈ జోడీ ఫ్యాన్స్ కోసం ఎగ్జైటింగ్ గా ఉంటుంది.నాగార్జున %–% అనుష్క కాంబినేషన్‌కు ప్రత్యేక ఫాలోయింగ్ ఉంది. వీరిద్దరు కలిసి నటించిన డాన్, రగడ, ఢమరుకం, ఊపిరి, సోగ్గాడే చిన్నినాయనా వంటి చిత్రాలు మంచి విజయం సాధించాయి. ఈ నేపథ్యంలోనే నాగార్జున 100వ చిత్రంలో అనుష్కను తీసుకున్నారనే వార్తలతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. సోషల్ మీడియాలో "నాగార్జున %–% అనుష్క కాంబోతో హిట్ గ్యారంటీ" అనే కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. మేకర్స్ దీనిపై అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ప్రాజెక్ట్ వివరాలు, ఇతర నటీనటుల జాబితా త్వరలో ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అనుష్క శెట్టి ఇటీవల క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో 'ఘాటీ' సినిమా చేసింది, అయితే ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలో ఆమె ఫ్యాన్స్ నాగ్ 100వ చిత్రంలో ఆమె పర్ఫార్మెన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.టాలీవుడ్ సూపర్‌స్టార్ అక్కినేని నాగార్జున ప్రస్తుతం తన సినీ కెరీర్‌లో కీలక మైలురాయిగా నిలిచే 100వ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటివరకు 99 సినిమాల్లో నటించిన నాగార్జునకు ఈ చిత్రం ప్రత్యేకం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా ఆయన కెరీర్‌లో ల్యాండ్‌మార్క్ మూవీగా నిలవనుందని విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటివరకు వచ్చిన టాక్ ప్రకారం, ఈ సినిమాకు "లాటరీ కింగ్" అనే టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. మూవీ కథ రాజకీయ నేపథ్యంలో సాగనుందని తెలుస్తుంది. చిత్రంలో నాగార్జున ద్విపాత్రాభినయం చేయబోతున్నారట.ఒక పాత్రలో సాధారణ వ్యక్తిగా, మరొకటి రాజకీయ నాయకుడిగా కనిపించను న్నాడట.అంతేకాదు చిత్రంలో ముఖ్యమంత్రి పాత్రలో మరో స్టార్ హీరో క్యామియో ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. హీరోయిన్ల విషయంలోనూ అనేక రూమర్లు వినిపిస్తున్నాయి. మొదట సీనియర్ నటి టబు నటించే అవకాశం ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె తప్పుకున్నట్టు సమాచారం. ఆ తర్వాత లేడీ సూపర్‌స్టార్ నయనతార ను తీసుకోవాలని మేకర్స్ పరిగణించినట్లు వార్తలొచ్చాయి. అయితే, చివరికి అనుష్క శెట్టి కీలక పాత్రలో నటించబోతున్నారని సమాచారం. 'బాస్' చిత్రంలో నాగార్జున %–% అనుష్క కెమిస్ట్రీ మంచి గుర్తింపు పొందింది, కాబట్టి ఈ జోడీ ఫ్యాన్స్ కోసం ఎగ్జైటింగ్ గా ఉంటుంది.నాగార్జున %–% అనుష్క కాంబినేషన్‌కు ప్రత్యేక ఫాలోయింగ్ ఉంది. వీరిద్దరు కలిసి నటించిన డాన్, రగడ, ఢమరుకం, ఊపిరి, సోగ్గాడే చిన్నినాయనా వంటి చిత్రాలు మంచి విజయం సాధించాయి. ఈ నేపథ్యంలోనే నాగార్జున 100వ చిత్రంలో అనుష్కను తీసుకున్నారనే వార్తలతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. సోషల్ మీడియాలో "నాగార్జున %–% అనుష్క కాంబోతో హిట్ గ్యారంటీ" అనే కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. మేకర్స్ దీనిపై అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ప్రాజెక్ట్ వివరాలు, ఇతర నటీనటుల జాబితా త్వరలో ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అనుష్క శెట్టి ఇటీవల క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో 'ఘాటీ' సినిమా చేసింది, అయితే ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలో ఆమె ఫ్యాన్స్ నాగ్ 100వ చిత్రంలో ఆమె పర్ఫార్మెన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కీర్తి సురేష్ అందం వెనక రహస్యం ఇదే

కీర్తి సురేష్.. సౌత్, నార్త్ సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. బాలనటిగా తెరంగేట్రం చేసిన ఈ అమ్మడు.. ఆ తర్వాత హీరోయిన్ గా ఇండస్ట్రీలో చక్రం తిప్పింది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస హిట్లతో స్టార్ డమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఇటీవలే బాలీవుడ్ ఇండస్ట్రీలోకి తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు చాలా కాలం తర్వాత తెలుగులో అవకాశాలు అందుకుంటుంది.సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. మహానటి సినిమాతో ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇందులో ఆమె నటనకు అడియన్స్ ఫిదా అయ్యారు. ఆ తర్వాత తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. మహానటి సినిమాతో ఉత్తమ నటిగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇందులో ఆమె నటనకు అడియన్స్ ఫిదా అయ్యారు. ఆ తర్వాత తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.కొన్ని రోజులుగా హిందీలో సినిమాలు చేస్తున్నప్పటికీ .. అక్కడ అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. ఇప్పుడు ఈ బ్యూటీ నార్త్ లో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. చాలా కాలం తర్వాత తెలుగు మరో ప్రాజెక్ట్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ అమ్మడు విజయ్ దేవరకొండ సరసన రౌడీ జనార్ధన్ చిత్రంలో నటిస్తుంది. కొన్ని రోజులుగా హిందీలో సినిమాలు చేస్తున్నప్పటికీ .. అక్కడ అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. ఇప్పుడు ఈ బ్యూటీ నార్త్ లో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. చాలా కాలం తర్వాత తెలుగు మరో ప్రాజెక్ట్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ అమ్మడు విజయ్ దేవరకొండ సరసన రౌడీ జనార్ధన్ చిత్రంలో నటిస్తుంది.ఇదిలా ఉంటే.. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించిన కీర్తి.. తిరిగి ఇండస్ట్రీలో యాక్టివ్ అయ్యింది. అలాగే ఆమె లుక్ సైతం మారిపోయింది. ఒకప్పుడు బొద్దుగా ఉన్న ఈ వయ్యారి.. ఇప్పుడు సన్నజాజి తీగల మారిపోయింది. తాజాగా తన ఫిట్నెస్, బ్యూటీ వెనుక సీక్రెట్ రివీల్ చేసింది. రోజూ ఎన్నో రకాల వ్యాయమాలు చేస్తానని చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే.. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించిన కీర్తి.. తిరిగి ఇండస్ట్రీలో యాక్టివ్ అయ్యింది. అలాగే ఆమె లుక్ సైతం మారిపోయింది. ఒకప్పుడు బొద్దుగా ఉన్న ఈ వయ్యారి.. ఇప్పుడు సన్నజాజి తీగల మారిపోయింది. తాజాగా తన ఫిట్నెస్, బ్యూటీ వెనుక సీక్రెట్ రివీల్ చేసింది. రోజూ ఎన్నో రకాల వ్యాయమాలు చేస్తానని చెప్పుకొచ్చింది. తాను కార్డియో వ్యాయమం చేసి త్వరగా బరువు తగ్గినట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కార్డియోవాస్కులర్ వ్యాయామం అనేది.. వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ చేయడమే అని.. ఇది కేలరీలను త్వరగా బర్న్ చేయడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని వెల్లడించింది. తాను కార్డియో వ్యాయమం చేసి త్వరగా బరువు తగ్గినట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కార్డియోవాస్కులర్ వ్యాయామం అనేది.. వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ చేయడమే అని.. ఇది కేలరీలను త్వరగా బర్న్ చేయడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని వెల్లడించింది. నిపుణుల శిక్షణ లేకుండా ఈ కార్డియో వ్యాయమలు చేయడం వల్ల కండరాల నష్టం జరుగుతుందట. అలాగే ఎక్కువగా ఆకు కూరలు, పండ్లు తీసుకున్నానని చెప్పుకొచ్చింది. రోజూకు 150 నిమిషాల పాటు మోడరేట్, ఇంటెన్సిటీ కార్డియో చేయడం వల్ల సులభంగా బరువు తగ్గినట్లు తెలిపింది. నిపుణుల శిక్షణ లేకుండా ఈ కార్డియో వ్యాయమలు చేయడం వల్ల కండరాల నష్టం జరుగుతుందట. అలాగే ఎక్కువగా ఆకు కూరలు, పండ్లు తీసుకున్నానని చెప్పుకొచ్చింది. రోజూకు 150 నిమిషాల పాటు మోడరేట్, ఇంటెన్సిటీ కార్డియో చేయడం వల్ల సులభంగా బరువు తగ్గినట్లు తెలిపింది.





## అందంలో అప్సరస స్టన్నింగ్ లుక్స్‌తో చంపేస్తోన్న ప్రగ్యా

ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోషూట్లతో కుర్రకారుకు కునుకు లేకుండా చేస్తుంది ప్రగ్యా జైస్వాల్. అందంలో అప్సరస్.. ట్రెడిషన్ లుక్స్ లోనూ గ్లామర్ ఫోజులతో యూత్ కు మెంటలెక్కిస్తోంది ఈ వయ్యారి. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. కానీ ఈ అందానికి మాత్రం టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆఫర్స్ రావడం లేదు.ప్రగ్యా జైస్వాల్.. తెలుగు సినీప్రియులకు సుపరిచితమే. కంచె సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈ భామ.. ఆ తర్వాత ఆ స్థాయిలో హిట్టు అందుకోలేదు. ఆడపాదడపా చిత్రాల్లో నటిస్తూ జనాలకు దగ్గరయ్యింది. చాలా కాలం తర్వాత బాలకృష్ణ సరసన అఖండ చిత్రంలో మరో హిట్టు ఖాతాలో వేసుకుంది ఈ బ్యూటీ. ప్రగ్యా జైస్వాల్.. తెలుగు సినీప్రియులకు సుపరిచితమే. కంచె సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈ భామ.. ఆ తర్వాత ఆ స్థాయిలో హిట్టు అందుకోలేదు. ఆడపాదడపా చిత్రాల్లో నటిస్తూ జనాలకు దగ్గరయ్యింది. చాలా కాలం తర్వాత బాలకృష్ణ సరసన అఖండ చిత్రంలో మరో హిట్టు ఖాతాలో వేసుకుంది ఈ బ్యూటీ.అఖండ మూవీ తర్వాత ఈ బ్యూటీకి మళ్లీ నిరాశే ఎదురయ్యింది. తెలు గులో ప్రగ్యా అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. మరోవైపు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అందరిని అట్రాక్ట్ చేస్తుంది. తాజాగా బ్యూటీఫుల్ లెహంగాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లన ు మెస్మరైజ్ చేస్తున్నాయి. అఖండ మూవీ తర్వాత ఈ బ్యూటీకి మళ్లీ నిరాశే ఎదురయ్యింది. తెలుగులో ప్రగ్యా అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. మరోవైపు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అందరిని అట్రాక్ట్ చేస్తుంది. తాజాగా బ్యూటీఫుల్ లెహంగాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను మెస్మరైజ్ చేస్తున్నాయి.ప్రస్తుతం ఈ బ్యూటీ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న టైసన్ నాయుడు చిత్రంలో నటిస్తుంది. అలాగే అఖండ 2లో అతిథిగా కనిపించే అవకాశం ఉందని టాక్. తెలుగులో అనేక చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీకి అంతగా గుర్తింపు రాలేదు. అలాగే ఇప్పటివరకు ఈ అమ్మడుకు సరైన బ్రేక్ సైతం రాలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ బెల్లంకొండ సాయి శ్రీనివాస్

# మాస్ జాతరతో రవితేజ మిషన్ స్టార్ట్



మాస్ మహారాజా రవితేజ మళ్లీ మాస్ ట్రాక్‌లోకి రావడానికి సిద్ధమయ్యాడు. ఈ నెల అక్టోబర్ 31న విడుదల కానున్న ఆయన 75వ చిత్రం 'మాస్ జాతర' తర్వాత వరుసగా మూడు కొత్త సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఒక్కో సినిమా వేర్వేరు జానర్‌లో ఉండటంతో, ఈసారి రవితేజ కెరీర్‌ను రీబూట్ చేసే సిరీస్ ఇదే అవుతుందని అభిమానులు నమ్ముతున్నారు. 'ధమాకా' తర్వాత మరోసారి శ్రీలీలతో జోడీ కట్టిన రవితేజ, ఈసారి కూడా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి రెడీ అవుతున్నారు. భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్లు మంచి రెస్పాన్స్ అందుకుంటున్నాయి. రవితేజ మార్క్ మాస్ యాక్షన్, ఎనర్జీతో కూడిన ఎంటర్‌టైనర్‌గా ఇది నిలిచే అవకాశం ఉంది.'నేను శైలజ', 'రెడ్' వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటిస్తున్న 76వ సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇందులో ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్పెయిన్‌లో షూటింగ్ జరుగుతున్న ఈ చిత్రానికి మొదట 'అనార్కలి' అనే టైటిల్ పరిశీలించగా, చివరికి ఈ పేరునే ఫైనల్ చేసినట్లు సమాచారం. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతి 2026లో విడుదల కానుంది.77వ ప్రాజెక్ట్ కోసం రవితేజ 'నిన్ను కోరి', 'మజిలీ', 'ఖుషీ' దర్శకుడు శివ నిర్వాణతో జట్టుకట్టనున్నారు. ఇది ఓ థ్రిల్లర్ డ్రామా జానర్‌లో తెరకెక్కనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రవితేజ తన వయసుకు తగ్గ సీరియస్, ఇంటెన్స్ పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం.రవితేజ 78వ ప్రాజెక్ట్‌గా కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించే ఓ సూపర్ హీరో కాన్సెప్ట్ మూవీ ప్లాన్ చేశారు. 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో పేరు తెచ్చుకున్న కళ్యాణ్ శంకర్‌కు ఇది మరో డిఫరెంట్ ప్రాజెక్ట్ కానుంది. సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. అయితే రవితేజ నుండి రానున్న నాలుగు సినిమాలు నాలుగు డిఫరెంట్ జానర్స్ లో రూపొందుతున్నాయి. 'మాస్ జాతర' %–% పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్, 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' %–

# వెట్రిమారన్ దర్శకత్వంలో 'శింబు' సినిమా




ప్రముఖ తమిళ దర్శకుడు వెట్రిమారన్, స్టార్ హీరో శిలంబరసన్ (శింబు) కాంబినేషన్‌లో ఒక సినిమా తెరకెక్కుతుందన్న విషయం తెలిసిందే. తమిళంలో 'అరసన్' గా రాబోతున్న ఈ చిత్రం తెలుగులో సామ్రాజ్యం పేరుతో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఇంట్రో ప్రోమోను చిత్రయూనిట్ విడుదల చేసింది. ఈ ప్రోమో చూస్తుంటే శింబు పాత్రను పరిచయం చేసినట్లు కనిపిస్తుంది. ఒక కేసులో భాగంగా అరెస్ట్ అయిన శింబు తాను ఎందుకు అరెస్ట్ అయ్యాడు అనేది మీడియా ముందు చెప్పే క్రమంలో ఈ సన్నివేశం సాగుతుంది. ముగ్గురిని హత్య చేసిన కేసులో నిందితుడిగా ఉన్న శింబును జడ్జి నువ్వు ఈ హత్య చేశావా అంటూ అడుగగా.. తనకి ఎలాంటి సంబంధం లేదంటూ శింబు చెబుతాడు. అనంతరం శింబు అసలు పాత్ర రివీల్ అవుతుంది. ఇక ఈ వీడియోను తెలుగులో అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ విడుదల చేశాడు. బ్యానర్‌పై ఈ సినిమాను కలైపులి ఎస్. థాను నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. తెలుగులో ఈ సినిమాను సురేష్ ప్రొడక్షన్స్ విడుదల చేయబోతుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794